# అమృతవేళ - శ్రేష్ఠ ప్రాప్తుల యొక్క వేళ...... 19-3-86

యు.కె.గ్రూప్‌తో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఆత్మిక తోటమాలి తన యొక్క ఆత్మిక గులాబీ పూల తోటని చూస్తున్నారు. ఈ ఆత్మిక గులాబీతోట ఇప్పుడు ఈ సంగమయుగంలోనే బాబా ద్వారానే తయారవుతుంది. బాప్‌దాదా ప్రతి ఒక్క గులాబి పువ్వు యొక్క ఆత్మీయత యొక్క సువాసన మరియు ఆత్మీయతతో వికసించియున్న పుష్పాల యొక్క వెలుగు చూస్తున్నారు. అందరూ సువాసన కలిగినవారే కానీ కొందరి సువాసన సదా ఉంటుంది, కొందరి సువాసన కొద్ది సమయానికే ఉంటుంది. కొన్ని గులాబీలు సదా వికసించి ఉంటున్నాయి మరియు కొన్ని అప్పుడప్పుడు వికసిస్తున్నాయి అప్పుడప్పుడు కొద్దిగా ఎండ లేక వాతావరణం వలన వాడిపోతున్నాయి కూడా కానీ అందరూ ఆత్మిక తోటమాలి తోటలో ఆత్మిక గులాబీలు. కొంతమంది ఆత్మిక గులాబీలలో జ్ఞానం యొక్క సువాసన విశేషంగా ఉంది, కొందరిలో స్మృతి యొక్క సువాసన విశేషంగా ఉంది, కొందరిలో ధారణ యొక్క సువాసన, కొందరిలో సేవ యొక్క సువాసన విశేషంగా ఉంది. కొంతమంది సర్వ సువాసనలతో సంపన్నంగా కూడా ఉన్నారు. తోటలో అన్నింటికంటే మొదట దేని వైపు దృష్టి వెళ్తుంది? సువాసన ఉన్నది ఆకర్షిస్తుంది. దానివైపే మొదట అందరి దృష్టి వెళ్తుంది. కనుక ఆత్మిక తోటమాలి ఆత్మిక గులాబీ పుష్పాలను చూస్తున్నారు. కానీ నెంబర్‌వారీగా ఉన్నారు. ప్రేమ అందరిపైన ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్క గులాబి పువ్వుకి తోటమాలి పట్ల చాలా ప్రేమ ఉంది. యజమానికి పుష్పాలపై ప్రేమ ఉంది మరియు పుష్పాలకు యజమానిపై ప్రేమ ఉంది. కానీ ఆత్మిక సువాసన, సదా సువాసనతో ఉన్న ఆత్మిక గులాబీలనే షోకేస్‌లో పెడతారు. సదా వికసించి ఉండాలి. ఎప్పుడూ వాడిపోకూడదు. రోజు అమృతవేళ బాప్‌దాదా స్నేహం మరియు శక్తి యొక్క విశేషపాలన ద్వారా ఆత్మిక గులాబీ పుష్పాలను కలుసుకుంటారు.

అమృతవేళ విశేషంగా ప్రభుపాలన యొక్క వేళ. అమృతవేళ విశేషంగా పరమాత్మ కలయిక యొక్క వేళ. ఆత్మిక సంభాషణ చేసే వేళ. అమృతవేళ భోళానాథుడు (అమాయకుడు) అయిన బాబా యొక్క వరదానాల ఖజానా నుండి సహజంగా వరదానం పొందే వేళ. మనస్సుకి కావలసిన ఫలం పొందే మహిమ ఈ అమృతవేళ సమయానికే ఉంది. శ్రమ లేకుండా తెరచి ఉన్న ఖజానా పొందే వేళ. ఈ స్వర్ణిమ సమయాన్ని అనుభవంతో తెలుసుకున్నారు కదా! ఈ శ్రేష్ఠ సుఖాన్ని ,ప్రాప్తులను అనుభవీ ఆత్మలే తెలుసుకుంటారు.బాప్‌దాదా కూడా ఆత్మిక గులాబీలను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా ఓహో నా ఆత్మిక గులాబీలు అంటున్నారు. మీరు ఓహో ఓహో పాట పాడుతున్నారు. బాప్‌దాదా కూడా ఇదే పాట పాడుతున్నారు. అర్థమైందా!

మురళీలు చాలా విన్నారు. వినీ వినీ సంపన్నం అయిపోయారు. ఇప్పుడు మహాదాని అయ్యి పంచి పెట్టే ప్లాన్ తయారు చేసుకుంటున్నారా? ఈ ఉత్సాహం చాలా మంచిది. ఈరోజు యు.కె. వారు అంటే సదా ఓ.కే.గా ఉండే వారి గ్రూప్. డబల్ విదేశీయుల ఒక్క మాట విని బాప్‌దాదా సదా నవ్వుతూ ఉంటారు.ఆ మాట ఏమిటి? ధన్యవాదాలు. ధన్యవాదాలు చెప్తూ బాబాని జ్ఞాపకం చేస్తారు. ఎందుకంటే మొదట ధన్యవాదాలు హృదయంతో బాబాకే చెప్తారు. ఎవరికైనా ధన్యావాదాలు చెప్తే మొదట బాబా జ్ఞాపకం వస్తారు కదా! బ్రాహ్మణ జీవితంలో మొదటి ధన్యవాదాలు


Created by Universal Document Converter

బాబాకే చెప్తారు. లేస్తూ, కూర్చుంటూ అనేకసార్లు ధన్యవాదాలు చెప్తున్నారు కదా! ఇది కూడా బాబాని జ్ఞాపకం చేయటానికి ఒక విధి. యు.కె. వారు రకరకాల హద్దుల యొక్క శక్తుల వారిని కలపటానికి నిమిత్తం అయ్యారు.అనేక రకాల జ్ఞానం యొక్క శక్తులు ఉన్నాయి. రకరకాల శక్తుల వారిని, రకరకాల వర్గాల వారిని, రకరకాల ధర్మాల వారిని, భాషల వారిని, అందరినీ కలిపి ఒకే బ్రాహ్మణ వర్గంలోకి తీసుకుని రావాలి. ఒకే బ్రాహ్మణ ధర్మంలోకి, భాషలోకి తీసుకుని రావాలి. బ్రాహ్మణుల భాష కూడా వేరు. కొత్తవారు అర్ధం చేసుకోలేరు. వీరు ఏమీ మాట్లాడుకుంటున్నారు అనుకుంటారు. బ్రాహ్మణుల భాష, డిక్షనరీ వేరు. యు.కె. వారు అందరినీ ఒకటి చేయడంలో బిజీగా ఉంటున్నారు కదా? సంఖ్య కూడా మంచిగా ఉంది, స్నేహం కూడా మంచిగా ఉంది. ప్రతీ స్థానం యొక్క విశేషత ఎవరిది వారిది. కానీ ఈరోజు యు.కె. వారిది వినిపిస్తున్నాను. వీరిలో యజ్ఞ స్నేహి, యజ్ఞ సహయోగి ఈ విశేషత మంచిగా కన్పిస్తుంది. ప్రతి అడుగులో యజ్ఞం అంటే మధువనం యొక్క లెక్క తీయటంలో మంచి నెంబర్ తీసుకున్నారు. డైరెక్ట్ మధువనం యొక్క స్మృతి ప్రత్యేకమైన లిఫ్ట్‌గా అవుతుంది. ప్రతి కార్యంలో, ప్రతి అడుగులో మధువనం అంటే బాబా స్మృతి, బాబా యొక్క చదువు, బాబా యొక్క బ్రహ్మభోజనం, బాబా యొక్క కలయిక ఉంటాయి. మధువనం స్వతహాగానే బాబా స్మృతి ఇప్పిస్తుంది. ఎక్కడ ఉంటున్నా మధువనం స్మృతి రావటం అంటే విశేషమైన స్నేహం, సహాయం లభిస్తుంది. ఎక్కేశ్రమ నుండి విడిపించబడతారు. సెకనులో స్విచ్ వేయగానే గమ్యం చేరుకుంటారు. బాప్‌దాదాకి ఏవిధమైన వజ్రాలు, రత్నాలు అవసరం లేదు. బాబాకి స్నేహం యొక్క చిన్న వస్తువే వజ్రాలు, రత్నాలు.అందువలనే సుదాముని అటుకులకి మహిమ ఉంది. దీని అర్ధం ఇదే! స్నేహం యొక్క చిన్న వస్తువైన సూదిలో కూడా మధువనం స్మృతి వస్తుంది అని. అది కూడా చాలా పెద్ద అమూల్యరత్నం. స్నేహానికే విలువ ఉంది. వస్తువుకి కాదు.ఎవరు ఎంత ఇచ్చినా స్నేహం లేకపోతే అది జమ కాదు. స్నేహంతో కొద్దిగా జమ చేసినా అది కోటానుకోట్ల జమ అవుతుంది. కనుక బాబాకి స్నేహమంటే ఇష్టం. యు.కె. వారికి విశేషంగా యజ్ఞ స్నేహం, యజ్ఞ సహయోగం ఆది నుండి ఉంది. ఇదే సహజయోగం కూడా. సహయోగులు, సహజయోగులు. సహయోగం స్మృతిరావటం ద్వారా కూడా బాబా స్మృతే వస్తుంది కదా! కనుక సహయోగులు స్వతహాగా సహజయోగి అవుతారు. యోగం బాబాతో ఉంటుంది. మధువనం అంటే బాప్‌దాదా స్మృతి ఉంటుంది. సహయోగి అయ్యేవారు, సహజయోగి సర్టిఫికెట్టులో మంచి నెంబర్ తీసుకుంటారు. మనస్సు యొక్క సహయోగులు బాబాకి ప్రియమైనవారు. అందువలన దీనికి స్మృతిచిహ్నాంగా దిల్‌వాడా మందిరం తయారుచేసారు. మనోభిరాముడైన బాబాకి మనస్సు యొక్క స్నేహం, మనస్సు యొక్క సహయోగులే ప్రియమైనవారు. చిన్న మనస్సు ఉన్న వారు చిన్న వ్యాపారం చేసి సంతోషపడతారు. విశాలహృదయం వారు విశాల వ్యాపారం చేస్తారు. విశాలహృదయం పునాది కనుక చాలా విస్తారం అవుతుంది. కొన్ని కొన్ని ప్రాంతాలలో వృక్షాన్ని చూస్తే ఆ వృక్షం యొక్క శాఖలు కూడా కాండంగా అయిపోతాయి. యు.కె. పునాదితో కాండం, శాఖలు వచ్చాయి. ఇప్పుడు ఆ శాఖలు కూడా కాండం అయ్యాయి. ఆ కాండం నుంచి కూడా శాఖలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికా, యూరప్, ఆఫ్రికా శాఖలు వచ్చాయి. అవి ఇప్పుడు కాండం అయ్యాయి. ప్రతి ఒక్క కాండం యొక్క శాఖలు కూడా మంచిగా వృద్ధి అవుతున్నాయి. ఎందుకంటే స్నేహం, మరియు సహయోగం యొక్క నీటితో పునాది గట్టిగా ఉంది. అందువలన విస్తారం కూడా మంచిగా ఉంది మరియు ఫలం కూడా మంచిగా ఉంది. మంచిది.


Created by Universal Document Converter